42మంది వీఆర్వోలకు ప్రొహిబిషన్ ప్రకటించిన కలెక్టర్

కలెక్టర్‌ను సన్మానించిన వీఆర్వో సంఘ రాష్ట్ర కార్యదర్శి, మారెల్ల

విశాలాంధ్ర-నరసన్నపేట: జిల్లాలో విఆర్వోలకు జిల్లా కలెక్టర్, లాఠ్కర్ శ్రీకేష్ బాలాజీరావు తీపి కబురు అందచేశారు. జిల్లాలో మొత్తం 108మంది గ్రేడ్-2 విఆర్వోలు విధులు నిర్వహిస్తుండగా, వీరిలో సుమారు 42మంది విఆర్వోలకు ప్రొబెషన్ ప్రకటించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ లాఠకర్‌కు రాష్ట్ర విఆర్వోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మారెల్ల అప్పలనాయుడు శాలువా కప్పి, పుష్పగుచ్ఛమందించి, సన్మానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ప్రొబెషన్ కోసం రాష్ట్ర విఆర్వోల సంఘం కృషి చేస్తుందని శనివారం కలెక్టర్ 42మంది విఆర్వోలకు ప్రొహిబిషన్ ప్రకటించటం అభినందనీయమని తెలిపారు. దీని వలన విఆర్వోలకు నెల జీతం స్కేల్ ప్రకారం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విఆర్వోల సంఘ అధ్యక్షులు, వంజరాపు రమేష్, రాష్ట్ర ప్రతినిధి, ప్రగడ వేణుగోపాలరావు, మధు, రాజారావు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పదిలో వెనుకబడిన విద్యార్థులను చైతన్యపరుస్తున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారము సరుబుజ్జిలి మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తకోట ప్రధానోపాధ్యాయురాలు టీ జయలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం ఉదయం కొత్తకోట, బురిడీవలస, వీరమల్లి పేట మరియు సరుబుజ్జిలి గ్రామాలలో గల 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించలేని విద్యార్థిని విద్యార్థులుకు ఇంటి వద్దకు వెళ్లి సంబంధిత స్టడీ మెటీరియల్ ఇవ్వటం జరిగిందని ఉపాధ్యాయులు తాడేల రాజారావు తెలిపారు. తల్లిదండ్రులతో పిల్లవాడు యొక్క చదువుపై శ్రద్ధ చూపించాలని, ఉపాధ్యాయులుగా మా బాధ్యత మేము నిర్వహిస్తామని పాఠశాల హిందీ ఉపాధ్యాయులు తెలిపారు అని రాజారావు తెలిపారు. గ్రామాలలో పర్యటించి విద్యార్థులని చైతన్య పరుస్తూ ఓదార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మామిడి రాంబాబు, పాఠశాల సిబ్బంది పోతురాజు, మన్మధరావు, నీరజ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెగా కంపెనీలో స్టోర్ ఇన్‌ఛార్జి దున్న శ్రీనుకు గాయాలు

విశాలాంధ్ర-పలాస : ఉద్దాన ప్రాంతంలో మంచినీటి కోసం మెగా కంపెనీ వారు పనులు నిమిత్తం రోడ్ ప్రక్కన గోతులు తవ్వి పైపులు వేస్తున్నారు. కాని చాలా దగ్గర్ల పెద్ద పెద్ద గోతులు తవ్వి వదిలేసి వున్నారు. దానికి పైపుల దగ్గర రెడ్ డేంజర్ టేపులు చుట్టాలి. బేరగేషన్ టేపు లు వెయ్యాలి....ఈ కంపెనీలో పనిచేసిన వ్యక్తికే ప్రమాదం జరిగింది. సామాన్యులు పరిస్థితి, రైతులు, కూలీలు ఎక్కువ మంది తిరుగుతూ ఉంటారు....గోతులున్న ప్రతిచోటా డేంజర్ టేప్లు పెట్టి గోతులు మూయాలి. రంగోయి నుండి బొడ్డపాడు వరకు రోడ్ టర్నింగ్ లో గోతులు వున్నాయి. వెంటనే అవి పూడ్చాలని సీపీఐఎంఎల్ నాయకులు మద్దిల రామారావు డిమాండ్ చేసారు. గాయాలపాలైన కామ్రేడ్ దున్న శ్రీనివాస్‌కు తలపైన, కంటి క్రింద భాగంలో 20కు మించి కుట్లు పడ్డాయి. వెంటనే కంపెనీ మేనేజ్‌మెంట్ స్పందించి మంచి వైద్యం అందించాలని కోరారు. కామ్రేడ్స్ నాగేశ్వరరావు, దుష్యంత్, అప్పారావు,కైలాస్, మల్లేశ్వరరావు కామేశ్వరరావు, నారాయణ, సన్యాసిరావు, జగదీష్‌లు, కొబ్బరి చెట్లూరు గ్రామస్తులు, బంధువులు, పలాస ప్రభుత్వాసుపత్రికి చేరి కామ్రేడ్ దున్న శ్రీనివాస్‌కు, తన భాగస్వామి దాలమ్మలను పరామర్శించారు.

సవర రమ్యా కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శ

విశాలాంధ్ర-పాతపట్నం: మండలంలోని శోభ పంచాయతీ గులిమిసింగి గూడకు చెందిన నేలబొంతు గిరిజన ఆశ్రమ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదివిన విద్యార్థిని సవర రమ్య (16సంవత్సరాలు) పాతపట్నం మండలం పెద్ద సున్నాపురం పంచాయతీ బంబుర గూడ లోని తన మేనత్త చిన్నింటి. లక్ష్మమ్మ నివాస గృహం నందు రాత్రి వేల నిద్రిస్తున్న సమయంలో పాముకాటుకు గురై ప్రమాదవశాత్తు మరణించినందున,పాతపట్నం నియోజకవర్గ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి గులిమిసింగి గూడలో రమ్య కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు ఆమెతో పాటు దొర పార్వతీశం, శ్రీకాకుళం ఎస్టీ సేల్ జిల్లా అధ్యక్షులు గురాడి అప్పన్న పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాల పరిశీలన

విశాలాంధ్ర-జలుమూరు : ప్రతినెల అన్ని అంగన్వాడి సెంటర్ ల నందు మొదటి బుధవారం మొదటి శనివారం, రెండవ శనివారం గర్భిణీ స్త్రీలకు టీడీ ఒకటి రెండు ఇంజక్షన్లు వేయబడుతుందని హెచ్‌ఎస్ చిన్నరాజులు తెలిపారు. శనివారం మండలంలో గల గొల్లపేట గ్రామంలో వ్యాధి నిరోధక టీకాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశు వు నుండి సంవత్సరం న్నర వయసు వరకు అన్ని రకాల వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలని, ఈ టీకా వలన శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, ఈ టీకాలు క్షయ, పోలియో, కంఠసరి, కోరింత దగ్గు, ధనుర్వాతము, పచ్చకామర్లు, నీళ్ల విరోచనాలు, నిమోనియా, మెదడువాపు, తట్టు, రూబిల్లా, తదితర వ్యాధుల నుంచి కాపాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎస్ చిన్నరాజులు, ఏఎన్ఎం ఆదిలక్ష్మి, ఆశ, అంగన్‌వాడీలు హాజరయ్యారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ

విశాలాంధ్ర-రణస్థలం : శాఖ గ్రంథాలయం లో ఉచిత వేసవి శిక్షణ తరగతులలో భాగంగా ఆరవ రోజు శనివారం దినపత్రికలు చదవడం, కథలు చదివించడం రాయించడం బోధించారు. కె. ఆంగ్ల ఉపాధ్యాయులు భాస్కర్ రావు స్పోకెన్ ఇంగ్లీష్ గూర్చి వివరించారు. విశ్రాంతి ఉద్యోగి ఆర్ ధర్మారావు నీతి కథలు (శ్రీకృష్ణ కథలు, మాతృ దినోత్సవం, దెయ్యాల కథలు) గురించి వివరించారు. తదనంతరం విద్యార్థిని విద్యార్థులు క్యారమ్స్, చెస్ ఆటల్లో పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి : సబ్ -స్టేషన్ పరిధి లో గల 33 కె.వి, 11 కె.వి. ఎరగాం ఫీడర్ మరమ్మతులు, లైన్లమీద చెట్ల కొమ్మలు తొలగించే ప్రక్రియలో భాగంగా 14న ఆదివారం ఉదయం 7.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ సరుబుజ్జిలి మండల పరిధిలోని గ్రామాలకు, ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (శ్రీకాకుళం) ఎస్. భయ్యన్నాయుడు తెలియచేశారు.

పాతపట్నంలో : అమ్మవారి ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో ట్రాన్స్‌ఫార్మర్‌ల మార్పు దృష్ట్యా 14.05.2023 ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పాతపట్నం విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో మరమ్మతులు నిమిత్తం విద్యుత్ నిలుపుదల చేయబడుతుంది, మండలంలోని, పరిసర ప్రాంతాలైన కొరసవాడ, కాగువాడ, పాతపట్నం, గోపాలపురం, చంగుడి, సరాలి, తిడ్డిమి, రంకిని, బోరుభద్ర, బగదల, గురుండితోపాటు పలు గ్రామాలకు ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టెక్కలి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్, రాజశేఖర్ తెలియజేశారు. కావునా విద్యుత్ వినియోగదారులు గమనించగలరని ఆయన తెలియచేశారు.

పుస్తెలతాడు చోరి

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం లబ్బా గ్రామం కు చెందిన కడగల సావిత్రి అనే మహిళ పొలంలో పనిచేస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి అమె దగ్గరకొచ్చి మంచివాడుగా నటిస్తూ తాగేందుకు మంచినీరు అడిగి కాస్త మంచిగా మాట్లాడుతూ అమె ఆదమరిచి ఉండగా ఒక్కసారిగా అమె మేడలోనున్న బంగారం పుస్తెలతాడును తెంపుకు వెళ్ళిన సంఘటన రెండు రోజుల క్రితం చోటుచేసుకుంది. ఈవిషయంపై బాధితురాలు సావిత్రి కొత్తూరు పోలీస్‌లకు ఫిర్యాదు చేశారు అతనెవరో తనకు తెలియదని, పొలంలో పనిచేస్తుండగా మంచినీరు అడిగితే ఇచ్చానని, ఇంతలో తనపై దాడిచేసి బలవంతంగా మెడలోనున్న 1.4 తులాల పుస్తెలతాడును ఆవ్యక్తి అపహరించుకుపోయాడని, విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో సావిత్రి కోరారు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నమని ఎస్ఐ గోవింద మీడియాకు తెలిపారు.

సుడా నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్లు

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో వెంచర్లు పుట్ట గొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. పట్టణ పరిధిలో వేసిన వెంచర్లకు పలు నిబంధనలు చెప్పే సుడా అధికారులు, గ్రామీణ ప్రాంతాల్లో వేసే వెంచర్ల పట్ల మౌనం వహించటం విమర్శలకు తావిస్తోంది. మండలంలో సత్యవరం రెవెన్యూ పరిధుల్లో వెంచర్లలో ఖాళీ స్థలం కొనుగోలు చేసుకున్న వ్యక్తులు ఎటువంటి ప్లాన్ అప్రూవల్ లేకుండా ఇంటి నిర్మాణాలు చేసినా డిటిసిపి అధికారులు పట్టించుకోవటం లేదు. అంతేకాక సుడా నిబంధనల ప్రకారం వెంచర్‌లో 40అడుగుల రహదారులు, నాలుగు సెంట్ల విస్తీర్ణం గల సైట్ ఏర్పాటు చేయాలని, రిజర్వ్ సైట్ వుంచాలని చెప్తున్నా, దీనికి విరుద్ధంగా గ్రామీణ ప్రాంతాల్లో వెంచర్లు వేయటం ఎంత వరకూ సమంజసమో అధికారులు చెప్పాలని ప్రజలు అంటున్నారు.

లోక కల్యాణార్థం విశ్వశాంతి యజ్ఞం

విశాలాంధ్ర-కవిటి : లోకకల్యాణార్థం విశ్వశాంతి యజ్ఞం చేపట్టినట్లు ఆలయ ధర్మకర్తలు పొందల కృష్ణారావు, శ్రీ రాంబాబు తెలిపారు. ఈ మేరకు శనివారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలో శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారి ఆలయంలో పురోహితులు నిరంజన్ పాడి, రమేష్ పాడి చే ఆలయ ధర్మకర్తలు పొందల కుమారి కృష్ణా రావు దంపతులు, సుప్రియ వెంకట శ్రీరాంబాబు దంపతులు లచే విశ్వశాంతి యజ్ఞం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజాము నుండి శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ చక్ర పెరుమాళ్ళ స్వామి వారికి ఆలయ అర్చకులు సత్యనారాయణ స్వామి,రాజు స్వామి,రాజేష్ స్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. 24 గంటల పాటు అఖండ నామ సంకీర్తన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ ప్రతి ఏటా వైశాఖ మాసం ఆఖరి శనివారం విశ్వశాంతి యజ్ఞం జరిపించటం సంప్రదాయంగా వస్తుందని ఇలా చేయడం వల్ల పాడి పంటలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటారని నమ్మకం అని తెలిపారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

క్యాన్సర్ వ్యాధి పట్ల అప్రమత్తత అవసరం : డాక్టర్ మోహనరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: క్యాన్సర్ సంబంధిత వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు పరీక్షలు నిర్వహించుకోవాలని డాక్టర్ తమ్మినేని మోహన్ రావు అన్నారు. శనివారం గేట్ దరి ఇందిరా గాంధీ విగ్రహం వద్ద వెంకట శివ సాయి క్లినిక్ మరియు పావని డెంటల్ క్లినిక్ ఆధ్వర్యంలో విశాఖపట్నం హెచ్ సి జి క్యాన్సర్ సెంటర్ ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు వంద మందికి ఉచిత క్యాన్సర్వైద్యపరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు థైరాయిడ్ గ్రంధి వాపులు మరియు గడ్డలు, జీర్ణకోశానికి సంబంధించిన పుండ్లు, విరోచనాలలో రక్తం బంకగా పడటం వంటివి జరుగుతుంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బగాన కార్తికేశ్వరరావు మరియు డాక్టర్ తమ్మినేని మోహన్ రావు ఉచిత పరీక్షల నిర్వహించి మందులను అందించారు. హెచ్ సి జి క్యాన్సర్ కేర్ ఆస్పత్రికి వ్యాధి లక్షణాలు నిర్ధారణ కొరకు శాంపిల్స్ పంపనమని వివరించారు. నిర్ధారణ పరీక్షల్లో రుజువైతే ప్రాథమిక వైద్య సదుపాయాలు అందిస్తామని తెలిపారు. శరీరంలో ప్రాథమిక లక్షణాలు కనిపించి నప్పుడు 91824 35377 నంబర్‌కు సంప్రదించాలని వారి కోరారు. ఆరోగ్య సిబ్బంది తోపాటు రమేష్, సువ్వారి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'చెత్త' బండిపై బారువ పంచాయతీ నిర్లక్ష్యం

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలంలో రెండవ మేజర్ పంచాయతీగా పేర్కొనబడే బారువలో రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన చెత్త సేకరణ వాహనంపై ఆ పంచాయతీ నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంది. కనీసం ఏడాది గడవక ముందే మరమ్మతులకు గురైన ఈ వాహనాన్ని చెత్త కుప్పల నడుమ తీసుకు వెళ్లి అనేక రోజులుగా నిలిపివేయడం అందరి నిర్లక్ష్యానికి నిలువుదట్టంగా మారింది. లక్షలాది రూపాయలు వెచ్చించి బారువ పంచాయతీకి అప్పగించి ఈ వాహనం ద్వారా ప్రతిరోజు వీధుల్లో చెత్తను సేకరించి డంపింగ్‌యార్డుకు తరలించాల్సి ఉంటుంది. అయితే ఏడాది గడవకముందే ఇటువంటి కొత్త వాహనం మరమ్మతులకు వచ్చిందంటే వాహనం నిర్వహణ ఏ స్థాయిలో ఉందో ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది. అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా కొత్త వాహనం ఇలా డంపింగ్‌యార్డులో విడిచిపెట్టి మరమ్మతులు చేపట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న తీరు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ప్రభుత్వ వాహనం పట్ల సరైన శ్రద్ధ లేనినిర్వహణ మూలంగా ఈ దుస్థితి దాపురించిందని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు అజమాయిషీ,పర్యవేక్షణ లేకపోవడం ఇటువంటి దుస్థితికి కారణమని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.

భక్తులకు శీతల పానీయాలు అందజేత

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కుసుంపురం గ్రామంలో నిర్వహిస్తున్నా హరేకృష్ణ హరేరామ మహామంత్ర యజ్ఞంలో భాగంగా స్థానిక మాతృమూర్తి యువజన సేవా సంఘం భక్తుల నిమిత్తం శీతల పానీయాలు సుమారుగా ఐదు వేల మందికి అందించారు. ఈనెల 12 నుంచి 16 వరకు హరే కృష్ణ హరే రామ మహా మంత్ర యజ్ఞం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తి యువజన సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

సమతా సమ్మేళన్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-నరసన్నపేట : సామాజిక సమరసతా వేదిక ఆధ్వర్యంలో వచ్చే జూన్ 25వ తేదీన శ్రీకాకుళంలో నిర్వహించనున్న సమితా సమ్మేళన్ కార్యక్రమానికి సంబంధించి, శనివారం నరసన్నపేట సామాజిక సమరసతా వేదిక అధ్యక్షులు, సదాశివుని కృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన బలహీన వర్గాలకు, నిమ్న జాతులకు అందించిన సేవలను ప్రస్తుతిస్తూ కార్యక్రమం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక ప్రతినిధులు, పెంటా హాటకేశం, చింతు పాపారావు, కె.ఎల్.ఎన్.మూర్తి, బి.జయవర్ధన్, పి.తవిటినాయుడు, వెంకటరమణ, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు, ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు శనివారం ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఎంపిసిలో వి.జ్యోత్స్న-984 మార్కులు సాధించగా, సిహెచ్. నిఖిత-983, ఎస్.అశ్విని-976 మార్కులు కైవసం చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు, టి.కేశవరావు, ఎస్.సాయిశ్రీనివాస్ శర్మ, బి.రాజేంద్రనాయుడు, యు.సాయిశంకర్‌బాబు, వి.సుధాకర్ పట్నాయిక్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలో తొలి ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-సోంపేట: మండలం పలాసపురం పంచాయతీలో మంజూరైన జగనన్న కాలనీ ఇళ్లలో ఇటీవల నిర్మాణ పనులు పూర్తయిన తొలి ఇంటిని స్థానిక జెడ్పీటిసి తడక యశోద, సర్పంచ్ తడక జోగారావు శనివారం ఘనంగా ప్రారంభించారు. ఆ గ్రామానికి చెందిన మార్పు సందీప్ దేవి దంపతులకు మంజూరైన ఇంటిని త్వరితగతిన పూర్తి చేసి శనివారం స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభించి గ్రామస్తులను ఆహ్వానించి వేడుక నిర్వహించారు. ఇలా అందంగా ఇంటి నిర్మాణం చేపట్టి గ్రామానికి సందీప్ దంపతులు స్ఫూర్తిగా నిలిచారు. వీరికి సర్పంచ్, జెడ్పీటీసీ సభ్యురాలు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పోలాకి రమణమూర్తి, పిరియా ప్రభాకర్, పిన్నింటి కామేష్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మారుమూల గిరిజన తండాలను మంత్రి డా. సీదిరి సందర్శన

మంత్రి రాకతో సంతోషం వ్యక్తం చేసిన ఆదివాసీ గ్రామ ప్రజలు

విశాలాంధ్ర-మందస : మండలం, చీపి పంచాయతీలో సర్పంచ్ సవర లక్ష్మీ ప్రియా చిరంజీవి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమ, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పాల్గొన్నారు. అడుగడుగునా హారతి తిలకాలతో మహిళలు, గ్రామ పెద్దలు, వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా మంత్రికి సత్కరించారు. చీపి సచివాలయం పరిధిలో గల కారిగాం, లొడిగిపిట్ట, చొక్కాంబో, రాజుపురం, బొందికారి,దాలసరి, పుట్టూరు, గౌరంగ్ సాయ, బెల్లబొర్ర, బి బొందికారి, చీపి, పంకాలం, నారాయణపురం, కొండమేర గ్రామంలో ఘనంగా జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సీదిరి అప్పలరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పంచాయతీ పరిధిలో ప్రతీ ఇంటికి వెళ్ళి సాంకేతిక కారణాలు వల్ల ఏదైనా సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి తక్షణమే అధికారుల సమక్షంలో పరిష్కారం కల్పించారు. ముందుగా కారిగాం గ్రామంలో మొదలైన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకును ప్రారంభించి అనంతరం లొడిగిపిట్ట, చొక్కాంబో, రాజుపురం, బొందికారి,దాలసరి, పుట్టూరు, గౌరంగ్ సాయ గ్రామాల్లో కార్యక్రమంలో పాల్గొని బెల్లబొర్ర గ్రామం చేరుకున్నారు. అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి ట్యాంకును ప్రారంభించారు. అక్కడ నుంచి బి బొందికారి గ్రామస్తులతో కొంత సమయం సరదాగా మాట్లాడారు. గతంలో వీరగున్నమ్మ సినిమా షూటింగ్ సందర్భంగా ఆ గ్రామానికి వచ్చిన మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు కి పూరి పాకలతో తాగడానికి మంచి నీళ్ళు లేని పరిస్థితి చూసి చలించిపోయారని, ఇప్పుడు చూస్తే పక్కా ఇల్లు కట్టి, శుద్ధ జలం కూడా మరికొన్ని రోజుల్లో ఇప్పిస్తున్న మంత్రి డాక్టర్ సీదిరి కి కృతజ్ఞతలు ఆ గ్రామస్థులు తెలిపారు. అనంతరం ప్రతీ ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాలు అమలు గురించి తెలుసుకున్నారు. అనంతరం చీపి గ్రామం చేరుకొని చీపి పంచాయతీ పరిధిలో సుమారు రూ.25 లక్షలు అంచనా విలువ తో నిర్మించిన సచివాలయాన్ని ప్రారంభించి అక్కడే శిశు సంక్షేమ శాఖ వారు ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ని సందర్శించి అంగన్వాడీల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం మరియు పిల్లలకు అన్నప్రసన చేశారు. అలాగే సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నాచురల్ ఫార్మింగ్ ఖరీఫ్ ప్రణాళిక 2023-24 స్టాల్ ని సందర్శించిన మంత్రి డాక్టర్ సీదిరి అనంతరం పార్టీ నాయకులతో కలిసి సచివాలయం పరిధిలో మధ్యాహ్నం భోజనాలు చేసి అక్కడ నుంచి పంకాలం, నారాయణపురం గ్రామం తన ప్రోగ్రాం ముందుకు సాగింది. అనంతరం చివరిగా ఒరిస్సా సరిహద్దైన కొండమేర గ్రామానికి చేరుకుని అక్కడ గిరిజనులతో చాలా సమయం సరదాగా గడిపి కార్యక్రమం ముగించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రతీ కుటుంబానికి వచ్చే సంక్షేమ పథకాలు వివరాలు ప్రతీ గడపకు వచ్చి

వివరించి ప్రతీ అక్క చెల్లెమ్మను పలకరించారు. అలాగే ఈ పంచాయతీని అన్నివిధాలా అభివృద్ధి చేసుకున్నామని తెలిపారు. నేడు మన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో పార్టీలకతీతంగా, వర్గాలకతీతంగా, రాజకీయాలను సైతం పక్కన పెట్టి ప్రతి ఇంటి తలుపులు తట్టి సంక్షేమ పథకాలు సచివాలయం వ్యవస్థ ద్వారా అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రతీ మహిళకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ సీదిరి తోపాటు ఎంపిపి డొక్కరి దానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, వైస్ ఎంపిపి సీర ప్రసాద్, ఎంపిడిఓ తిరుమల రావు,జడ్పిటిసి ప్రతినిధి సవర బాలకృష్ణ, యువజన నాయకులు కిషోర్,ఉప సర్పంచ్ గార భవానీ కుర్మారావు, ఎంపీటీసీ సవర కాంచన, మాజీ ఎంపీపీ సవర కామేష్, భీముడు, దీనబంధు, శ్రీరాములు, సోషల్ మీడియా కన్వీనర్ గున్న రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, శక్తి కన్వీనర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

కాశీబుగ్గ సిఐ శ్రీనివాస్

విశాలాంధ్ర-పలాస : బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాశీబుగ్గ సీఐ శ్రీనివాస్ హెచ్చరించారు. శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ మున్సిపాలిటి పరిసర ప్రాంతాల్లో మందు బాబులు, ఆకతాయిలు విచ్చలవిడిగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, అతివేగంతో వాహనాలు నడిపిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేకాట వంటి అసాంఘిక ఆటలు అడే వారికి హిస్టరీ షీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. భూదందాలు జరగ కుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన పిర్యాదులు అందితే వారిపై కఠిన మైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గడిచిన వారం రోజుల లో బహిరగ ప్రదేశాలలో మద్యం సేవించి న, అతివేగతో వాహనం నడిపిన కేసులలో పట్టుబడిన 96మందిని సివిల్ జడ్జి కోర్టు లో హాజరు పరుస్తామని తెలిపారు. పై నేరాలకు సంబంధించిన సమాచారం పోలీసులకు అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కాంగ్రెస్ వైపు ప్రజల చూపు

విశాలాంధ్ర-టెక్కలి : దేశప్రజలు కాంగ్రెస్ పార్టీవైపు చూస్తున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిది పేరాడ పరమేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కోతమనుసూధనరావు అన్నారు. కర్ణాటకలో జరిగిన శాసనసభ ఎన్నికలనుద్దేశించి టెక్కలిలో వారొక ప్రకటన విడుదల చేశారు. మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టి లబ్ధిపొందాలనుకున్న బీజేపీ ని కర్నాటకలో ప్రజలు తిరస్కరించారని, ఇటీవల జరిగిన హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లోనూ వారు ఇదే తీర్పు ఇచ్చారని, ఈ ఘటనలు ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని స్పష్టం చేస్తున్నాయని వారు అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ వ్యవస్థల్ని దూరం చేయడం, ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్మయడం, ప్రభుత్వాన్ని కూలదోయడం, మన విద్వేషాల్ని రెచ్చగొట్టడం, ప్రతిపక్షాలపై కక్షసాధింపునకు దిగడం, నిరుద్యోగం, మితిమీరిన అప్పులు, విఫలమైన విదేశాంగ విధానంతో మోదీ సర్కార్ ప్రజల తిరస్కరణకు గురైందని వారు విమర్శించారు. కర్నాటకలో విజయానికి కృషిచేసిన ఆ పార్టీ శాతీయ 'నాయకత్వంతో పాటు, రాష్ట్ర పి.సి.సి అధ్యక్షులు గిడుగు రుద్ర రాజు, కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, రాకేష్ రెడ్డి, జంగా గౌతం, సుంకర పద్మ తదితరులకు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

ఆపదలో ఉన్నవారికి ఏదో ఒక రూపంలో సహాయపడాలి

వన్ టౌన్ ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్థానిక డే అండ్ నైట్ కూడలి దరిలో గల శ్రీశ్రీశ్రీ విజయగణపతి ఆవరణలో మజ్జిగ చలివేంద్రాన్ని శనివారం వన్ టౌన్ ఎస్.ఐ మొజ్జాడ ప్రవల్లిక ప్రారంభించి సుమారు 600 మంది బాటసారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మండుటెండలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తిని తీరుస్తున్న జీల్ ఫౌండేషన్ సేవలు విస్తృతమని చేస్తున్నారన్నారు. రానున్న వారాంతంలో వేసవి వేడిగాలులకు వడదెబ్బకు గురయ్యే అవకాశాలున్నాయని, బయటకు వచ్చేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వృద్ధులు, పిల్లలకు అధిక నీరు అవసరమని, వేసవి తాపానికి ఉపశమనంగా మజ్జిక తాగాలన్నారు. రానున్న వారంలో వేసవి గాలులు దృష్టిలో పెట్టుకొని జీల్ ఫౌండేషన్‌తో పాటు మరికొన్ని స్వచ్ఛంద సంస్థలు ప్రతి ముఖ్య కూడళ్లలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలన్నారు. ప్రజలకు సేవ చేయాలనుకునే వారికి మజ్జిక చలివేంద్రాలు ఒక చక్కటి వేదికని, ప్రతి ఒక్కరూ ! ఆపదలో ఉన్నవారికి ఏదో ఒక రూపంలో సహాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ తో పాటు, టూ టౌన్ పీఎస్ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, ఆలయ అర్చకులు, జీల్ ఫౌండేషన్ సాయి, న్యూ బ్లడ్ బ్యాంకు సభ్యులు నంది ఉమా శంకర్, శివ తదితరులు పాల్గొన్నారు.

విధినిర్వహణలో అలసత్వం వద్దు - ఏపిఎం పైడి కూర్మారావు

విశాలాంధ్ర-ఆమదాలవలస : స్వయం శక్తి సంఘాల అభ్యున్నతి కోసం గ్రామీణ ప్రాంతంలో నిత్యము పనిచేస్తున్న సిబ్బంది పనితీరులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ పైడి కూర్మారావు అన్నారు. అన్ని గ్రామ సంఘాలలోగల మహిళా పొదుపు సంఘాలు నిత్యం జరుపు తున్న ఆర్థిక లావాదేవీలపై సభ్యులందరికీ అవగాహన, సరైన పుస్తక నిర్వహణ ఉండా లని సూచించారు. శనివారం మండల సమాఖ్యలో సిబ్బంది శిక్షణ సమీక్షా సమా వేశంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి సంఘం పంచ సూత్రాలు పాటించేటట్లుగా చూడా ల్సిన బాధ్యత సిబ్బంది పైన ఉందని తెలిపారు. లావాదేవీలను ఆన్లైన్లో పొందు పరిచే ప్రక్రియ అయిన మొబైల్ బుక్ కీపింగ్ షెడ్యూల్ ప్రకారం ఏ గ్రేడ్ లో ఉండేటట్లు పని చేయాల్సి ఉందని, ఈ విషయంలో సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు. క్లస్టర్ కోఆర్డినేటర్లు షెడ్యూల్ ప్రకారం టూర్ చేస్తూ ,గ్రామాలలో సంఘాల సమావేశం ,పుస్తక నిర్వహణను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమా వేశంలో క్లస్టర్ కోఆర్డినేటర్లు చంద్రరావు, రమణ, సుభద్ర, ఉమా, రామప్పుడు తోపాటు మండల సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో రాహుల్‌గాంధీయే ప్రధానమంత్రి

విశాలాంధ్ర-రణస్థలం : కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడంతో శనివారం శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలో ఎచ్చెర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, రాష్ట్ర బీసి సెల్ కన్వీనర్ కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కర్ణాటక ప్రజలు అత్యధిక మెజారిటీతో విజయం కాంగ్రెస్ పార్టీ కి అందించారని, రాబోయే 2024 ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని ప్రతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు రానున్నాయని, కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు మేలు జరుగుతుందని, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి కొత్తకోట్ల లక్ష్మి, రణస్థలం మండల అధ్యక్షులు జోగి నాయుడు, ఎచ్చెర్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎ జగదీష్ నాయుడు, మీసాల గణేష్, బి. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-అరసవల్లి : కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో విజయం సాధించినందుకు శనివారం ఇందిరా విజ్ఞాన్ భవన్లో డిసిసి అధ్యక్షులు బొడ్డేపల్లి సత్యవతి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్నడ రాష్ట్రంలో బిజెపి అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలను మతతత్వ రాజకీయాలను అర్థం చేసుకొని కన్నడ ప్రజలు బిజెపికి బుద్ధి చెప్పారన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఐకమత్యంగా పనిచేసే పార్టీ విజయానికి కృషి చేయడం అభినందనీయమని ఇదే స్ఫూర్తితో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ రావాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ దేశ అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరచాలని బిజెపిని తరిమికొట్టాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సనపల అన్నాజీరావు, దేశళ్ల గోవిందా మల్లిబాబు, రెల్ల సురేష్, లఖినేని నారాయణరావు,బస్వా షణ్ముఖరావు, కె.వివిఎల్. ఎన్. ఈశ్వరి,మంత్రి నరసింహమూర్తి, కూరాకుల వెంకటరావు,లఖినేని సాయిరాం, లఖినేన సునీల్, అంబటి దాలినాయుడు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ ద్వారా కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చు

జూనియర్ సివిల్ జడ్జి డి.శ్రీభరణి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గ్రామాల్లో చిన్నచిన్న తగాదాలతో ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకొని న్యాయం కోసం ఏళ్ళు తరబడి కోర్టులు చుట్టూ తిరిగే కంటే రాజీ మార్గం ఎంచుకొని జాతీయలోక్ ఆదాలత్ ద్వారా సులభంగా కేసులు పరిష్కరించుకోవచ్చునని శ్రీకాకుళం స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ అఫ్ ఫస్ట్ క్లాస్, మండల న్యాయ సేవా సంఘం ఇంచార్జి అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి డి. శ్రీభరణి అన్నారు. అమె స్థానిక జూనియర్ కోర్టులో జాతీయ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ లోక్‌ఆదాలత్‌లో బెంచ్ సభ్యులుగా వెలమల అప్పలనాయుడు, సీనియర్ న్యాయవాధి ఎల్.గోవిందరావు, స్వచ్ఛంద కార్యకర్త వ్యవహరించారు. లోక్‌ఆదాలత్‌లో మొత్తం 420 కేసులు పరిష్కరించబడ్డాయని, ఇందులో 75 క్రిమినల్ కేసులు, 343 పెట్టీకేసులు, 2 సివిల్ దావాలు పరిష్కరించబడ్డాయని, కేసులు పరిష్కరించిన నగదు రూ. 8 లక్షలు, అలాగే అపరాధ రుసుము రూ. 10వేలు వేయటం జరిగిందని కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ కార్యాక్రమంలో రెండవతరగతి మేజిస్ట్రేట్ సీపాన భాస్కరరావు, న్యాయవాదులు సంవతిరావు శ్రీధరరాజు, కె. వెంకటరావు, కోర్ట్ కానిస్టేబుల్ బి. బాలకృష్ణ, వెంకటరావు, నాగరాజు, ఆశోక్, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, జలుమూరు, నౌపడ మండలాలకు చెందిన కక్షిదారులు పాల్గొన్నారు.

నేడు చింతాడపేటలో సత్సంగం

విశాలాంధ్ర-పోలాకి: ప్రతి నెల రెండో వారంలో జరగనున్న సత్సంగం నేడు చింతాడపేటలో జరగనున్నట్లు శ్రీ స్వామి రామయోగి సేవాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు బమ్మిడి విశ్వనాథం తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ భక్తులు లకు మరింత జ్ఞానోదయం కొరకు భగావద్గీత ను మరింత విపులంగా వివరిస్తున్నట్లు చెప్పేరు. ఈ భగవద్గీత సాధకులు పలాస ప్రాంతీయులు శ్రీమతి యేరుకోలా ఆశామాతాజీ వస్తున్నట్లు అన్నారు.కావున ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

- **ప్రియాగ్రహారంలో హనుమాన్ జయంతి...** నేడు ప్రియగ్రహారంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు జరుగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఉదయం 6 గంటల నుంచి ప్రత్యేక పూజలు అభిషేకములు జరుగుతున్నట్లు చెప్పారు.మధ్యాహ్నం అన్న సమారాధనతో పాటు సాయంత్రం భజన కాలక్షేపం శివ భాగవతం వంటి సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ముగిస్తున్నట్లు చెప్పారు.

104 ఉద్యోగస్తుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-పలాస : 104 ఎంఎంయూ ఉద్యోగస్తులకు ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని, గతంలో వలే రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా 104 ఎంఎంయూ ఉద్యోగస్తులను నిర్వహించాలని, ఆప్కాస్‌లో చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని అలాగే జీవో నెంబర్ 4459 ప్రకారం పీఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా అమలు చేయాలని, ఎంప్లాయిస్ కాంట్రిబ్యూషన్ అరబిందో యాజమాన్యమే చెల్లించాలని, అలాగే ప్రతినెల జీతాలు బకాయిలు లేకుండా చెల్లించాలని, ప్రస్తుతం పనిచేస్తున్నటువంటి ఉద్యోగస్తులకు స్థానిక ప్రదేశాలకు బదిలీ చేయాలని కోరారు.

అలాగే 104 రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు ఈనెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగే ఉద్యమంలో శనివారం శ్రీకాకుళం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో పలాసలో నిరసన చేపట్టారు. ఇందులో జిల్లా ప్రెసిడెంట్ నారాయణరావు, అలాగే రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బమ్మిడి లోకనాథం, ట్రెజరర్ సనపల నరేష్, కమిటీ మెంబర్ అన్నెపు ధనలక్ష్మి, రోణంకి చంద్రకాంత, కె. కృష్ణారావు, జయ కుమార్, ఎస్ మురళి మరియు 104 డ్రైవర్లు డీఈవోలు పాల్గొన్నారు.

సేవలోనే నిజమైన సంతప్తి

- రెడ్డి గిరిజాశంకర్, ఆమని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నాక్యాంటీన్‌కు ఆహారం అందజేత

- 24వ రోజు అన్నా క్యాంటీన్ కొనసాగింపు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: సేవలోనే నిజమైన సంతప్తి ఉంటుందని, తమ పెళ్లి రోజున పేదల కడుపు నింపడం ఆనందంగా ఉందని రెడ్డి గిరిజాశంకర్, ఆమని దంపతుల తెలిపారు. శనివారం అన్నాక్యాంటీన్ 24వ రోజు రెడ్డి గిరిజాశంకర్, ఆమని దంపతుల పెళ్లిరోజు సందర్భంగా అన్నాక్యాంటీన్‌కు ఆహారం అంద జేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచ్ ల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ మాట్లాడుతూ పేదలకు కూడు, గూడు, గుడ్డ కల్పించడమే టీడీపీ సిద్ధాంతమని, అన్నార్తుల కోసమే అన్నాక్యాంటీను ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరుస్తామన్నారు. టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ ఆధ్వర్యంలో నడుస్తున్న అన్నాక్యాంటీన్ శనివారం 24వ రోజు కొనసాగించారు. అలాగే పాత బస్టాండ్ లో 14వ రోజు కూడా అన్న క్యాంటీన్ ను నిర్వహించారు. అలాగే మొబైల్ వ్యాన్ల ద్వారా నగరంలో పేదలకు, నిరాశ్రయులకు భోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం పార్టీ, మళ్ళీ తెలుగుదేశం ప్రభుత్వం 2024 లో అధికారంలోకి వస్తుందన్నారు. 2024 లో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మరలా అన్నా క్యాంటీన్లను కొనసాగిస్తారని చెప్పారు. అన్న క్యాంటీన్ ల ద్వారా ప్రతిరోజు జిల్లాలో వేలాది మంది కడుపు నింపుకునే వారన్నారు. చంద్రబాబునాయుడు మరలా ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనుకూలమైన పాలన అందిస్తారని, నేటి వైస్సార్సీపీ పాలనలో రాష్ట్రంలో పెరిగిన నిత్యావసరధరలతో పేదల, సామాన్యుల బతుకులు చిన్నాభిన్నమైనవని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 500 మంది అన్నార్తులు భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అంబటి లక్ష్మిరాజ్యం, తిన్సప్ నియోజకవర్గం అధ్యక్షులు రెడ్డి శంకర్ దంపతులు, చెన్నారమణ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: వేసవి సెలవులు కావడంతో విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా శిబిరాల్లో ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారు. శ్రీకాకుళం జిల్లాకు ఈ ఏడాది 50 వేసవి క్రీడా శిక్షణా శిబిరాలు మంజూరు చేశారు. బడులకు సెలవులు కావడంతో పిల్లలు మైదానాల్లో కనిపిస్తున్నారు. పలు క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లాకు గుర్తింపు తెచ్చిన క్రీడల్లో ఒకటైన బాక్సింగ్ క్రీడకు సంబంధించి శిక్షణకు పెద్దఎత్తున విద్యార్థులు తరలి వస్తున్నారు. శనివారం బాక్సింగ్ శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. నిత్యజీవితంలో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని, ప్రతీ ఒక్కరూ వేసవి సెలవుల్లో ఏదో ఒక క్రీడల్లో శిక్షణ పొందాలని వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థలు కో..ఆర్డినేటర్ జి.ఇందిరాప్రసాద్ పిలుపునిచ్చారు. ప్రతీ ఒక్కరూ దిన చర్యలో నడక, నవ్వు ఎట్లా భాగం చేసికుంటారో క్రీడలను కూడా భాగస్వామ్యం చేసుకోవాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు, వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ కె.వి.ఆర్.మూర్తి అన్నారు. క్రీడలు సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడతాయని స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అన్నారు. వేసవి శిబిరాలని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శారీరక, మానసిక, పునరుత్తేజానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని సీనియర్ బాక్సింగ్ కోచ్ ఎం.ఉమామహేశ్వరరావు అన్నారు. విద్యార్థులకు, పెద్దలకు క్రీడలు దివ్యౌషధం వలే పనిచేస్తాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో శ్రీకాకుళం జిల్లాకు ఆరు అవార్డ్స్ బాక్సింగ్ క్రీడలో సంపాదించిన ఘనత సాధించామన్నారు. ఇటీవల సీఎం కప్ టోర్నీలో శ్రీకాకుళం జిల్లా కు బాక్సింగ్‌లో ప్రధమ స్థానం లభించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సూపరింటెండెంట్ కణితి మధుసూదన్, సీనియర్ న్యాయవాది టి.బాలమురలీ కృష్ణ, వాకర్స్ ప్రతినిధులు ఎస్.సంజీవరావు, ఎం.మల్లిబాబు, కె.రవి, బడే వెంకటరమణ, బాక్సింగ్ సహాయ కోచ్ రాజీవ్‌తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ గృహకల్పన

ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస/పొందూరు: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస నియోజక వర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ఉండాలన్నదే తన అభిమతమని ఏపీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. నియోజక వర్గానికి 8978 గృహాలు నిర్మాణంలో ఉండగా 3వేలు గృహాలు మంజూరు కాగా, అర్హులైన వారికి వాటిని మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. శనివారం పొందూరు మండలానికి సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 29 పంచాయతీల్లో జగనన్న లేఅవుట్ల లో పనుల పురోగతిపై గృహ నిర్మాణ శాఖ అధికారులు మండల తహసిల్దార్, సర్వేయర్ లతో సమీక్షించారు. మండలంలో 26.10 సెంట్లు విస్తీర్ణంలో 15 లేఅవుట్లు ఏర్పాటుచేసినట్లు వివరించారు. వీటిలో 1009 ప్లాట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. 672 మంది లబ్ధిదారులకు వాటిలో పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. నిర్దేశించిన లేఔట్లలో నిర్మాణం పూర్తయిన ఇళ్ల వివరాలను స్పీకర్ అడిగి తెలుసుకున్నారు. డిమాండ్ ఉన్న చోట్ల అర్హులైన వారికి ఇళ్ల మంజూరు విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. అవసరమైతే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారితో చర్చించి అదనపు గృహాలు మంజూరుకు చర్యలు చేపడతానన్నారు. ఇప్పటివరకు ఎన్ని గృహాలు పూర్త య్యాయో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తాను గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలంలో పలు గ్రామాల ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ పీడీ గణపతి, తహశీల్దార్ యస్ రాంబాబు, హౌసింగ్ ఏఈ రమణ, జెడ్పీటీసీ లోలుగు కాంతారావు, వైయస్సార్ పార్టీ మండల టౌన్ అధ్యక్షులు పప్పుల రమేష్ కుమార్, గాడు నాగరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కోంచడా రమనమూర్తి, స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మి, మార్కెట్ కమిటీ అధ్యక్షులు బాడన సునీల్, మండల సచివాలయాల కోఆర్డినేటర్ బడాన కృష్ణ, మండల మహిళా అధ్యక్షురాలు తమ్మినేని కృష్ణకుమారి, వైఎస్ఆర్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల ఇంజనీరింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే కలమట

విశాలాంధ్ర-మెళియాపుట్టి: దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న యువగళం పాదయాత్ర 100 రోజుల పూర్తి కానున్న సందర్భంలో యువగళం పాదయాత్రకు సంఘీభవంగా ఈ నెల 15వ తేది సోమవారం పాతపట్నం నియోజికవర్గం కొత్తూరు మండలంలో చేపడుతున్న సంఘీభవ పాదయాత్రలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ కోరుతున్నారు. మెళియాపుట్టి మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో శనివారం మండల క్లస్టర్ ఇంచార్జిలు, యునిట్ ఇంచార్జిలు మరియు నాయకులు, కార్యకర్తలతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపడుతున్న ఓటర్ వెరిఫికేషన్, హౌస్ మాపింగ్ తదితర విధానాల్ని తెలుసుకుంటూనే వాటిని వేగవంతం చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపడుతున్న ఇవ్వగలం 100 రోజుల పూర్తవుతున్న సందర్భంగా సంఘీభావంగా కొత్తూరులో చేపడుతున్న పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటుగా ఎస్ రామ్మోహన్ సిలార్, చంద్రశేఖర్, లలితకుమారి, వసంత్, శ్రీధర్, పరమేశ్వర్, భాస్కర్ రావు, పలువురు నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

- గురుదేవ్ ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ పుట్టినరోజు వేడుకలు

- రక్తదానం చేసిన ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు, టీడీపీ యువనాయకులు గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: గతంలో కొద్ది మందికి మాత్రమే పరిమితమైన ఆధ్యాత్మికత నేడు విశ్వవ్యాప్తమైందని, ప్రస్తుతం చాలా మంది ధ్యానం, యోగ సాధన ద్వారా మానసిక శాంతిని పొందుతున్నారని ఉమ్మడి జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు, టీడీపీ యువనాయకులు గొండు శంకర్ అన్నారు. గురుదేవ్ ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్ గురూజీ పుట్టినరోజు సందర్భంగా శనివారం నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో గొండు శంకర్ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కోట్లాది మంది మానసిక రోగాలతో సతమవుతున్న ప్రస్తుత తరుణంలో ఆధ్యాత్మికత అవసరం ముందు కన్నా ఎక్కువ ఉందని చెప్పారు. ఆధ్యాత్మికత ద్వారా పొందే ప్రయోజనాన్ని జాతి, వర్గ, కులమతాలకు అతీతంగా అందరికీ అందే విశిష్ఠ కార్యాన్ని గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ తన భుజస్కంధాలకు ఎత్తుకున్నారని వివరించారు. గతంలో ఎన్నడూ చూడని మానసిక సంక్షోభం మన ప్రపంచాన్ని కుదిపేస్తున్న ఈ కాలంలో 66వ పుట్టినరోజు జరుపుకోబోతున్న గురుదేవ్ లక్షలాది ప్రజలు, సేవా కార్యకర్తలు, వైద్యులతో మమేకమవుతూ వారికి స్ఫూర్తి ఇస్తూ ఈ సంక్షోభాన్ని మానవాళి సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు కృషి చేస్తున్నారని చెప్పారు. ఇప్పటిదాకా 2.70 కోట్ల మంది ఆర్ట్ ఆఫ్ లివింగ్ కార్యకర్తలు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని వివరించారు. గురుదేవ్ శ్రీశ్రీ రవిశంకర్ స్థాపించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఈ నాలుగు దశాబ్దాల్లో విద్యా రంగం మొదలుకుని సంక్షోభ నివారణ దాకా అనేక విభాగాల్లో సేవలు అందించిందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ మద్దతుతో కోవిడ్ బాధితుల కోసం ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ 200 పడకల ఆసుపత్రిని నిర్మించిందని, కోవిడ్ సంక్షోభ సమయంలో ప్రజల మానసిక ఆరోగ్యం కోసం గురుదేవ్ ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారన్నారు. సంక్షోభ నివారణ కార్యక్రమాలలో గురుదేవ్ ముందుంటారని, కొలంబియా అతర్యుద్ధం నుంచి కశ్మీర్, ఈశాన్య భారత దేశం దాకా ఎన్నో ఘర్షణలలో అన్ని వర్గాలను కలుపుకుపోయి శాంతిస్థాపనకు కృషి చేశారని గొండు శంకర్ వివరించారు. గొండు శంకర్‌తో పాటు గొద్దు చిన్న, పోలినాయుడు, రవిశంకర్‌తో పాటు సుమారు 15 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అమ్మన్నాయుడు, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ పి. జగన్మోహనరావు, విశ్రాంత డిఈఓ బలివాడ మల్లేశ్వరరావు, నాగావళి హెూటల్ అధినేత వరదా ఆనంద్, డీడీసీ మెంబర్ రవిశంకర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ కల్పన, ఆర్ట్ ఆఫ్‌లింగ్ సీనియర్ కార్యకర్త పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ముద్దాడ చినబాబు ఆసుపత్రి వద్ద పాదచారులకు, వాహనదారులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎల్.హెచ్.ఎం.ఎస్ కెమెరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- పకడ్బందీగా రాత్రి వేళల్లో గస్తీ ...

- ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు

- జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా పోలీసు శాఖ అందిస్తున్న ఎల్. హెచ్చు.ఎం.యస్ కెమెరాల సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాత్రి వేళల్లో గస్తీని పకడ్బందీగా అమలు చేయాలని,ప్రాపర్టీ నేరాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అధికారులను జిల్లా ఎస్పీ జి.ఆర్.రాధిక సూచించారు. శనివారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో జరిగిన ఆస్తి సంబంధిత నేరాలపై పోలీస్ స్టేషన్స్ వారీగా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ముందుగా వివిధ రకాల నేరాల సరళిని పరిశీలించి, నేరాలను నియంత్రించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని, నేరస్తులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి గస్తీ ముమ్మరంగా తిరగాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేసవిన పద్యంలో దొంగతనాలు చేసేవారు లాడ్జిల్లో స్టే చేసేందుకు వస్తుంటారని, అట్టి పరిస్థితుల్లో రాత్రి వేళలో లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేసి సీసీ కెమెరాలు పర్యవేక్షించాలని ఎస్పి సూచించారు. లాడ్జి నిర్వాహకులు కచ్చితంగా బస చేసి వ్యక్తుల యొక్క పూర్తి వివరాలు, చిరునామా తో కూడిన గుర్తింపు కార్డు రిజిస్టర్లు నందు పొందుపరిచే విధంగా లాడ్జి నిర్వాహకులకు తెలపాలని తప్పక ఎస్పీ ఆదేశించారు. పగటి పూట, రాత్రి వేళ గస్తీలను పటిష్టంగా అమలుపరచాలని, వాహనాల తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత వ్యక్తులను వారి ఫింగర్ ప్రింట్ ద్వారా వెరిఫై చేయడం ద్వారా వారు పాత నారస్తులుగా గుర్తించినందుకు వీలుంటుందని ఎస్పీ తెలిపారు. అదేవిధంగాసబ్ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి స్వయంగా గస్తీలు నిర్వహిస్తూ నేరాలు జరుగకుండా చూడాలని, డిఎస్పీ, సిఐలు వారి వారి పరిధిలో గస్తీలను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఎక్కువగా నేరాలు జరుగుతున్న పోలీస్ స్టేషన్స్ పరిధిలో గస్తీలను పెంచాలని సూచించారు. బ్యాంకు,ఎటిఎం వ్యాపార సముదాయాలు, ముఖ్య కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా, అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. నేరాలను నియంత్రించేందుకు, నేరాలు జరుగకుండా తీసుకోవలసిన చర్యలు పై మహిళా పోలీసులు, జాగృతి బృందాల ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ టిపి విఠలేశ్వర్, సీసీఎస్ సీఐ వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ సీఐ ప్రసాద్ రావు, ఫింగర్ ప్రింట్ విభాగం ఎస్ఐ భరత్ కుమార్ పాల్గొన్నారు.

దేవతామూర్తుల విగ్రహాలతో గ్రామ ప్రదక్షిణ

విశాలాంధ్ర-జలుమూరు: మండలం టెక్కలి పాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా విఘ్నేశ్వర, హనుమాన్, లక్ష్మీదేవి, సీత, రామ, లక్ష్మణ దేవతామూర్తుల విగ్రహాలతో గ్రామ ప్రదక్షణ నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట ఉత్సవంలో భాగంగా యాగశాల ప్రవేశం, ప్రతిష్ట సంకల్పం, పుణ్యాహవాచనము, అఖండ దీపారాధన తదితర కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుని భార్యకు వైఎస్ఆర్ భీమా చెక్ పంపిణీ

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం కాగువాడ గ్రామానికీ చెందిన బెవర తేజ మృతి చెందిన విషయం తెలిసినదే ఆయనకి ఇద్దరు పిల్లలు భార్యా ఉన్నారు వైఎస్ఆర్ భీమా పథకం ద్వారా దహన సంస్కారా ఖర్చు లకు రూ.10వేలు చెక్ ను శనివారం మృతిని భార్యకు అందచేసారు, త్వరలోనే భీమా క్రింద వచ్చే అమౌంట్‌ను కూడా అందిస్తామని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్లి జగదీశ్వర రావు, ఎంపీటీసీ ప్రతినిధి అమర రమణ, వైస్ సర్పంచ్ గణపతి మధు బాబు, కో ఆప్షన్ నెంబర్ మాధవ పోళ్ళి, గణపతి రమేష్ నాయుడు, సచివాలయ ఇబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-టెక్కలి : కావలి లో నిన్న బీజేపీ నాయకులపై పోలీసుల అనుచితమైన ప్రవర్తనను టెక్కలి నియోజకవర్గం నాయకులు డా. హనుమంతు ఉదయ్ భాస్కర్ తీవ్రంగా ఖండించారు. ఇటీవల జాతీయ కార్యవర్గ సభ్యులు సత్యకుమర్ పై పోలీసుల దౌర్జన్యం గుర్తుచేశారు. కేంద్ర బీజేపీ వెన్నుదన్నుగా ఆంధ్రరాష్ట్ర అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందుకుంటున్న జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో బీజేపీ నాయకులపై ద్రాష్టికానికి పొడిగడుతుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు సహించరని హెచ్చరించారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయం నేటి కర్ణాటక ఎన్నికల ఫలితాలపై రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కు స్పందన అంటున్న కాంగ్రెస్ నాయకులకు ఈ సంవత్సరం నిర్వహించిన ఎన్నికల్లో పంజాబ్, వుత్తరప్రదేస్, సిక్కిం, త్రిపుర, నాగల్యాండ్ రాష్ట్రాల్లో బీజేపీ విజయ బావుటా ఎగురవేసింది అని పునరుద్ఘాటించారు. ఈ నాటి కర్ణాటక ఫలితాలు వాపుని చూసి బలుపు అనుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పట్ల ఉదయ్ భాస్కర్ సానుభూతి వ్యక్తం చేశారు.

ఉపాధి వేతనదారులు రెండుపూటలా ఎందుకు పనిచేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: ఉపాధి వేతన దారులు రెండు పూటల పని ఎందుకు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం శ్రీకాకుళం రూరల్ మండలం తండ్యావలస గ్రామంలో ఉపాధి పని వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి చట్టంలో పనిచేసే కార్మికులకు కొలతల ప్రకారం వేతనాలు ఇస్తారు తప్ప రోజు కూలీ కాదు అని ఆయన అన్నారు, కూలీలు ఎన్ని గంటలు పనిచేయాలని నిబంధన లేదన్నారు, మనం పొద్దు పొడవక ముందే పనికి వెళ్లి 11 గంటల తర్వాత ఇళ్లకు చేరుకుంటున్నం దీనిని చూసి పెత్తందారులు తట్టుకోలేక కూలీలపై దుష్ప్రచారం చేస్తున్నారు, ఉపాధి చట్టం ఉంటే పెత్తందారుల మాట చెల్లుబాటు కావడం లేదని కనుక ఈ చట్టాన్ని రద్దు చేయాలని గోల చేస్తున్నారు, పెత్తందారుల మాటలకు తలగ్గిన బిజెపి ప్రభుత్వం సరతలు పెట్టి మనమే ఉపాధి పనిని మానేసే విధంగా కుట్రలు చేస్తుంది, దీనిని మనం తీవ్రంగా వ్యతిరేకించాలి అని ఆయన కోరారు, రెండు పూటల పని వెంటనే రద్దు చేయాలని, సమ్మర్ అలవెన్స్ 40% ఇవ్వాలని, వంద రోజులు పని పూర్తి చేసుకున్న కుటుంబాలకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం పని చూపాలని, గ్రామాలతో పాటు పట్టణాల్లో కూడా పని కల్పించాలని, పని చేసే చోట కనీస సౌకర్యాలు అయిన టెంటు, మంచినీళ్లు, మెడికల్ కిట్టు ఇవ్వాలి నీళ్ల కు పది రూపాయలు, గుణపాం, పారకు పదును పెట్టడానికి 50 రూపాయలు తట్ట కు 20 రూపాయలు చెల్లించాలి, ఆన్లైన్ మాస్టర్ విధానం రద్దు చేసి పాత పద్ధతిని అమలు చేయాలని, పే సిప్పులు ఇవ్వాలని, క్షేత్రస్థాయి మెట్లకు స్మార్ట్ ఫోన్లు ఇచ్చి ఐదు రూపాయలు పారితోషం చెల్లించాలని, పై డిమాండ్ల సాధన కోసం ఈనెల 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నా కార్యక్రమంలో జిల్లాలో ఉన్న ఉపాధి వేతనదారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సేవా భావంతో వర్తక సంఘం అనుబంధ విద్యాసంస్థలు

విశాలాంధ్ర బ్యూరోబి అనకాపల్లి : ఏ ఎమ్ ఏ ఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం శనివారం గవరపాలెం లో జరిగింది. గౌరీ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ డాక్టర్ గెల్లా జయ బాబు, పర్యవేక్షకురాలు వెంటకోట అనురాధ మాట్లాడుతూ అనకాపల్లి వర్తక సంఘం ఆధ్వర్యంలో సేవా భావంతో సుదీర్ఘకాలంగా అనకాపల్లి మర్చంట్స్ అసోసియేషన్ లింగమూర్తి కళాశాల విజయవంతంగా నడుస్తోందన్నారు. పేద, మధ్యతరగతి వర్గాలకు విద్యనందించాలని సదాశయంతో ఎటువంటి లాభా పేక్ష లేకుండా సాధారణ రుసుములతోనే కళాశాలను నడుస్తోందన్నారు. అనకాపల్లి వర్తక సంఘం ప్రతి ఏడాది సుమారు కోటి రూపాయల వరకు కళాశాల నిర్వహణకు వ్యయం చేస్తుందన్నారు. ఏ కళాశాలలో లేనివిధంగా ఎన్సీసీ, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్, క్రీడా ప్రాంగణాలు, మైదానాలు, గ్రంథాలయాలు, మ్యూజియం, పరిశోధన కేంద్రాలు, వసతి గృహాలు కళాశాలలో ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎదుర్కొంటున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు పోటీని తట్టుకొని విజయవంతంగా మంచి ఫలితాలతో కళాశాల నడుస్తో%శీ%దని వివరించారు. ఇప్పుడు పూర్వ విద్యార్థుల సంఘాన్ని మరింత బలోపేతం చేస్తున్నామన్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల వెబ్సైట్లో పూర్వ విద్యార్థులంతా నమోదు కావాలని వారు కోరారు. పూర్వ విద్యార్థుల సంఘ ప్రతినిధులు బొడ్డేడ అప్పారావు, ఇది పెనుమత్స కృష్ణంరాజు, కే ఎస్ వి సత్యనారాయణ, కళాశాల పీ.డీ కొణతాల అప్పలస్వామి, గౌరీ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి కొణతాల రాజేంద్రప్రసాద్, సంఘ ప్రతినిధులు ఆడారి నరసయ్య నాయుడు, పొలమరశెట్టి బలరామ్, కొణతాల రామచంద్రరావు, విల్లూరి అప్పలనాయుడు, ఆడారి గంగాధర్ రావు, కాండ్రేగుల సూర్యనారాయణ, వై డీ వీ కే ప్రసాద్, శరగడం వెంకటేశ్వరరావు, కాండ్రేగుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.